RNI-TELTEL/2017/72695

27 జూలై 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :142

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన లోక్ సభ స్పీకర్

కేంద్ర ప్రభుత్వంపై విపక్షాల అవిశ్వాస తీర్మానం

ఇండియా కూటమితో పాటు తీర్మానాన్ని ఇచ్చిన బీఆర్ఎస్

అన్ని పార్టీలను సంప్రదించి చర్చ జరిగే తేదీని ప్రకటిస్తానన్న స్పీకర్

వివరాలు 2లో..



## రాజీనామా చేసే సమస్యే లేదు

- అధిష్ఠానం ఆదేశిస్తే తప్పుకుంటానని బీరేన్ సింగ్ వివరణ
- మణిపూర్ అల్లర్లకు అక్రమ వలసదారులే కారణమని ఆరోపణ
- రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంపైనే దృష్టి పెట్టామని వెల్లడి

వివరాలు 2లో..



మణిపూర్ లో అల్లర్లు, మహిళల నగ్న ఊరేగింపు ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా



# మోదీపై అవిశ్వాసం

## ఎన్డీఏ X ఇండియా +

| వ్యతిరేకం 331 | అనుకూలం 141 | తటస్థం 71 |
|---|---|---|

- అవిశ్వాసానికి బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతు
- తాము వ్యతిరేకమని వెల్లడించిన వైఎస్సార్సీపీ
- బీఆర్ఎస్ నోటీసుపై సైన్ చేసిన ఎంఐఎం అధినేత అసద్
- సంఖ్యాబలం లేక వీగిపోనున్న తీర్మానం
- మణిపూర్ పై చర్చించే వ్యూహంలో భాగమే అన్న విపక్షాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర ప్రభుత్వంపై ఇండియా పార్టీల కూటమి, బీఆర్ఎస్ లోక్ సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. నిన్నటి వరకు మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని పట్టుబట్టిన విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. లోక్ సభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు గౌరవ్ గొగొయ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు స్పీకర్ కు నోటీసు అందించారు. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర రావు కూడా నోటీసు ఇచ్చారు. నామా ఇచ్చిన నోటీసుపై ఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ కూడా సంతకం చేయడం గమనార్హం.

వివరాలు 2లో..

## పుట్టిన రోజు మోజులో ఉన్న కేటీఆర్ ప్రజలను పట్టించుకోలేదు

డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తామన్నారు.. నగరాన్ని మురికికూపంగా మార్చారు



### వరదలతో హైదరాబాద్ అతలాకుతలం అయిందన్న రేవంత్

### వరదలపై కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపాటు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం అతలాకుతలంగా మారిందని, వరదలతో బాధ పడుతున్న ప్రజలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. పుట్టినరోజు వేడుకల మోజులో ఉన్న కేటీఆర్ ప్రజల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వర్షాలు, వరదలపై కనీసం సమీక్షను కూడా నిర్వహించలేదని దుయ్యబట్టారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించినప్పటికీ ఎలాంటి జాగ్రత్త చర్యలు

వివరాలు 2లో..

## వనమా పిటిషన్ పై హైకోర్టులో విచారణ.. తీర్పు రిజర్వు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. తాను సుప్రీంకోర్టును ఆశ్రయించే వరకు తీర్పును నిలిపివేయాలని పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. 2018 ఎన్నికల సమయంలో సమ ర్పించిన అఫిడవిట్ లో తన భార్య పేరున ఉన్న ఆస్తులు,

వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాలలో మహిళలు, బాలికల మిస్సింగ్

వివరాలు వెల్లడించిన కేంద్రం

2019 నుండి 2021 వరకు 22,278 మంది మహిళలు మిస్సింగ్

ఈ మూడేళ్ల కాలంలో 7928 మంది బాలికలు మిస్సింగ్

తెలంగాణలోను మిస్సింగ్ వివరాలు వెల్లడించిన కేంద్రం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలుగు రాష్ట్రాలలో మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర హోంశాఖ బుధవారం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గత మూడేళ్లలో 72,767 మంది అదృశ్యమైనట్లు పార్లమెంటుకు నివేదించింది. ఇందులో 15,994 మంది

వివరాలు 2లో..

## ఎన్డీయేలో ఉన్న మూడు బలమైన పార్టీలు ఇవే

ఎన్డీయేలో ఈడీ, ఐటీ, సీబీఐలే బలమైన పార్టీలన్న థాకరే

కొన్ని పార్టీలకు ఒక్క ఎంపీ కూడా లేరని ఎద్దేవా

ఎన్నికలకు ముందు మాత్రమే బీజేపీకి అది ఎన్డీయే ప్రభుత్వమని విమర్శ

వివరాలు 2లో..



## ఇది మోదీ ఇస్తున్న హామీ

- మూడోసారి గెలిచాక భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని వ్యాఖ్య
- బీజేపీ హయాంలో మౌలిక సదుపాయాలు పెంచినట్లు తెలిపిన మోదీ
- గ్రామాల్లో 4 లక్షల కిలో మీటర్ల రోడ్లు వేశామన్న ప్రధాని

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే లోక్ సభ ఎన్నికల్లో గెలిచి బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందని, అప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో ప్రగతి మైదాన్ ప్రారంభోత్సవం

## అవిశ్వాస తీర్మానంతో ఒరిగేదేమీ లేదు

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానంపై కిషన్ రెడ్డి స్పందన

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడూ ఒకటేనని విమర్శ

తెలంగాణలో మార్పు రావాలంటే బీజేపీ ప్రభుత్వం రావాల్సిందేనని వ్యాఖ్య



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ లో ఉన్న ఎమ్మెల్యేలంతా వనమాలే



- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా ఎన్నికల కమిషన్ ను తప్పుదోవ పట్టించినవాళ్లేనన్న షర్మిల
- దొరల్లా చెలామణి అవుతూ దొరక్కుండా తిరుగుతున్న దొంగలని విమర్శ
- అఫిడవిట్లో చూపించింది గోరంతైతే దాచింది కొండంత అని మండిపాటు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో రెడ్ అలర్ట్..

అత్యవసరమైతేనే బయటకు రావాలి

- భారీ వర్షాల నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జీహెచ్ఎంసీ
- అత్యవసర పరిస్థితుల్లో 9000113667, 040-21111111 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచన
- ఐటీ ఉద్యోగుల లాగ్-ఔట్ వేళల మార్పు ఆగస్ట్ 1 వరకు పొడిగింపు

వివరాలు 2లో..



# మోదీపై అవిశ్వాసం..

- మొదటి పేజి తరువాయి
సాధారణంగా 50 మంది పార్లమెంటు సభ్యుల మద్దతు ఉంటే అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి వీలుంటుంది. ప్రస్తుతం ఎన్డీఏకు లోక్ సభలో 330 మంది ఎంపీల బలం ఉంది. రాజ్యసభలో 8 సీట్లు తక్కువగా ఉండటం గమనార్హం. ఇండియా కూటమి పార్టీల బలం 140 మంది సభ్యులు. మరో 60 మంది ఏ కూటమిలోనూ లేరు. దీంతో అవిశ్వాసం వీగిపోవడం దాదాపుగా ఖాయమే! అయినా విపక్షాలు వ్యూహాత్మకంగానే అవిశ్వాసం అస్త్రాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. 2018లో మోదీ ప్రభుత్వంపై అప్పటి యూపీఏ కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీఏకు 325, విపక్షాలకు 126 మంది ఎంపీల మద్దతు ఉండగా వీగిపోయింది.

**మెజార్టీ లేకున్నా 'అవిశ్వాసం'**

ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయేకూటమికి 331 మంది సభ్యుల మద్దతుంది. 'ఇండియా' కూటమితో కలిపి వివిధ పార్టీలకు చెందిన 141 మంది సభ్యులు అవిశ్వాసానికి మద్దతు పలుకుతున్నారు. మరో 71 మందికిపైగా ఏ కూటమిలోనూ లేరు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోవడం దాదాపు ఖాయమే అయినప్పటికీ.. కేవలం మణిపుర్ అంశంలో చర్చల కోసం ప్రతిపక్షాలు ఈ వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కాగా.. గతంలో 2018లో మోదీ ప్రభుత్వంపై అప్పటి యూపీఏ కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. ఎన్డీయేకు 325 మంది, విపక్షాలకు 126 మంది మద్దతు ఇవ్వడంతో అది వీగిపోయింది.

**లోక్ సభ సెక్రటరీని కలిసిన నామా**

మణిపూర్, తదితర ముఖ్య అంశాలపై చర్చించకుండా బాధ్యతా రహితంగాద

వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీస్ కు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ను కలిశారు.

## అవిశ్వాస తీర్మానంతో ఒరిగేదేమీ లేదు

**హైదరాబాద్** :కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. మరోవైపు తెలంగా ణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంతో ఒరిగేదేమీ లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు మూడూ ఒక్కటేనని చెప్పారు. ఈ మూడు పార్టీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ మూడు పార్టీలు పలుసార్లు తెలంగాణను పాలించాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కారు స్టీరింగ్ ఎంఐఎం దగ్గర ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేవలం బీజేపీ మాత్రమే బీఆర్ఎస్ తో పోరాటం చేస్తుందని... బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడూ కుటుంబ పార్టీలే అని విమర్శించారు. తెలంగాణలో మార్పు రావాలంటే బీజేపీ ప్రభుత్వం రావాల్సిందేనని చెప్పారు.

## బీఆర్ఎస్ లో ఉన్న ఎమ్మెల్యేలంతా వనమాలే

హైదరాబాద్ :బీఆర్ఎస్ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ లో ఉన్న ఎమ్మెల్యేలందరూ వనమాలేనని ఆమె విమర్శించారు. వీళ్లంతా ఎన్నికల కమిషన్ ను తప్పుదోవ పట్టించిన వాళ్లేనని అన్నారు. సమాజంలో దొరల్లా చెలామణి అవుతూ దొరక్కుండా తిరుగుతున్న దొంగలేనని చెప్పారు. ఎన్నికల అఫిడవిట్లో చూపించింది గోరంతైతే దాచింది కొండంత అని అన్నారు.

అధికార పార్టీ ఎమ్మెల్యేల అఫిడవిట్లు తక్షణం తనిఖీ చేసి, తప్పుడు సమాచారం ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వైఎస్సార్టీపీ విజ్ఞప్తి చేస్తుందని షర్మిల తెలిపారు. ఎన్నికల సంఘాన్ని మోసం చేసి అధికారాన్ని అనుభవిస్తున్న వారిని మళ్లీ పోటీకి అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నామని చెప్పారు.

## వనమా పిటిషన్ పై హైకోర్టులో విచారణ..తీర్పు రిజర్వు

- మొదటి పేజి తరువాయి
కేసుల వివరాలను సమర్పించలేదని వనమా వెంకటేశ్వరావుపై మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు 2019లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారించిన తెలంగాణ హైకోర్టు ఈనెల 25న కీలక తీర్పును ఇచ్చింది. అంతేకాకుండా వనమా వెంకటేశ్వరరావుపై అనర్హత వేటేసింది. 2018 నుండి ఎమ్మెల్యేగా జలగం వెంకటరావు కొనసాగుతారని న్యాయస్థానం తెలిపింది. మరోవైపు కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు సీఈవో వికాస్ రాజ్ ను కలిశారు. హైకోర్టు జడ్జ్ మెంట్ ను అమలు చేయాలని ఆయన తెలిపారు. సాయంత్రం హైకోర్టు తీర్పు కాపీని సీఈవోకు జలగం అందజేసారు. ఇవాళ ఉదయం తెలంగాణ హైకోర్టు నిర్ణయం పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీకి అందజేశారు.

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుండి వనమా వెంకటేశ్వరరావు పోటీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జలగం వెంకటరావు బరిలోకి దిగాడు. ఈ ఎన్నికల్లో జలగం వెంకటరావుపై వనమా వెంకటేశ్వరరావు 4 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. ఆ తర్వాత పరిణామాల్లో వనమా వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ లో చేరారు. ఆయన బీఆర్ఎస్ లో చేరడంతో జలగం వెంకటరావు.. ఆ పార్టీకి కొంత దూరంగా ఉంటున్నారు. అయితే మొదటినుండి బీఆర్ఎస్ లోనే కొనసాగిన విషయాన్ని జలగం వెంకట్ రావు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడ బీఆర్ఎస్ లో కొనసాగుతానని ఆయన ప్రకటించారు.

## పుట్టిన రోజు మోజులో ఉన్న కేటీఆర్ ప్రజలను పట్టించుకోలేదు

- మొదటి పేజి తరువాయి
తీసుకోలేదని విమర్శించారు. హైదరాబాద్ ను డల్లాస్ గా, ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ గా చేస్తానని కేసీఆర్ గొప్పలు చెప్పుకున్నారని... చివరకు తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి నగరాన్ని మురికికూపంగా మార్చారని రేవంత్ అన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో ప్రజలకు మేలు జరిగే ఒక్క పని కూడా చేపట్టలేదని విమర్శించారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... నాలాలు, వరద ప్రాంతలకు వెళ్లకూడదని రేవంత్ సూచించారు. పాడుబడ్డ ఇళ్లు, పాత భవనాల వద్దకు వెళ్లొద్దని చెప్పారు.ద

పిల్లలను బయటకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండి సహాయసహకారాలను అందించాలని పిలుపునిచ్చారు. ఈరోజు, రేపు ప్రజలకు ప్రభుత్వం సరైన సేవలను అందించాలని... లేకపోతే శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ విద్యార్థులకు మరో గుడ్ న్యూస్.. 4 రోజులు సెలవులు..

తెలంగాణాలో భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలెర్ట్ జారీ చేశారు.. ఈ మేరకు అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.. ఇక భారీ వర్షాల నేపథ్యంలో స్కూళ్లు, కాలేజీలు తదితర అన్ని రకాల విద్యాసంస్థలకు ఈ సెలవులు వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది తెలంగాణ సర్కార్. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ నిర్ణయం తీసుకుంది కేసీఆర్ ప్రభుత్వం.. గత రాత్రి అధికారిక ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి. మొత్తంగా చూస్తే.. వర్షాల కారణంగా ఈ నెలలో భారీగా విద్యార్థులకు సెలవులు వచ్చాయి.. పోయిన వారం ఏకంగా మూడు రోజులు సెలవులు

ప్రకటించారు ఈ నెల 20, 21 తేదీల్లోనూ భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. ప్రస్తుతం వర్షాలు మళ్లీ దంచి కొడుతుండడంతో సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇప్పుడు ప్రభుత్వం విద్యార్థులకు మరో గుడ్ న్యూస్ ను చెప్పింది.. ఈ నెలలోనే మొహర్రం కూడా ఉంది. ఈ నెల 29న (శనివారం) మొహర్రం సందర్భంగా విద్యాసంస్థలకు సెలవు ఉంటుంది. ఆ తర్వాత రోజు ఆదివారం..

ఈ క్రమంలో ఈ నెలలో మరో 2 సెలవులు విద్యార్థులకు రానున్నాయి. వర్షాలు అధికంగా ఉంటే.. ఈ సంఖ్య పెరిగే



అవకాశం ఉంది.. ఈ నెల 28న మొహర్రం సందర్భంగా ఆప్షనల్ హాలీడే ఉద్యోగులకు ఉంటుంది. ఆప్షనల్ హాలీడే తీసుకున్న వారికి వరుసగా ఐదు రోజులు సెలవులు రానున్నాయి%ౌా% ఇక వర్షాలు మాత్రం ఇప్పట్లో తగ్గేలా లేవు.. ఇప్పటి వరకు కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీటిమయం అయ్యాయి.. రోడ్లు మొత్తం చెరువులను తలపిస్తున్నాయి.. జనాలు వర్షాలకు ఇబ్బందులకు గురవుతున్నాయి.. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు..

## హైకోర్టులో రేవంత్ పిటిషన్.. ఎందుకంటే

ఓఆర్ఆర్ టెండర్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఆ వివరాలు తెలుసుకోవడానికి ఆర్టీఐని సంప్రదించినా వారు స్పందించట్లేదని ఆయన ఆరోపించారు. దీంతో జులై 26న ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్? వేశారు.

ఓఆర్ఆర్‌లీజు టెండర్ల విషయంలో అధికార బీఆర్?ఎస్? హస్తం ఉందని ఆయన పదే పదే ఆరోపిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీఐ కూడా సమాచారం ఇవ్వకపోవడం.. ప్రభుత్వం నుంచి పెద్దగా స్పందన రాకపోవడంతో హైకోర్టులో వేసిన పిటిషన్?పై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఆర్టీఐకి కమిషనర్‌లు లేకపోవడంతోనే సమాచారం రావడం లేదంటూ ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ని సీఎం కేసీఆర్ కుటుంబం పల్లీ బఠాణీల మాదిరి అమ్ముకుంటుందని రేవంత్‌గతంలో ఆరోపించారు.

గ్రోత్‌కారిడార్‌పరిధిలో ఉన్న ఓఆర్ఆర్‌ని హెచ్ఎండీఏ కిందకు మార్చడంలో ఉన్న మతలబు బయటపెట్టాలని ఆయన అన్నారు. మంత్రి కేటీఆర్ బినామీలకు ఔటర్‌రింగు రోడ్డుని



## విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన లోక్ సభ స్పీకర్

కేంద్ర ప్రభుత్వంపై లోక్ సభలో విపక్ష కూటమి ఇండియా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సమర్పించిన ఈ తీర్మానానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. మరోవైపు ఇండియా కూటమిలో లేని బీఆర్ఎస్ కూడా అవిశ్వాస తీర్మానం నోటీసును ఇచ్చింది. తీర్మానాన్ని స్వీకరించిన స్పీకర్.. అవిశ్వాస తీర్మానంపై చర్చ కోసం తగిన తేదీని నిర్ణయించేందుకు అన్ని పార్టీల నేతలతో చర్చిస్తానని తెలిపారు. తీర్మానంపై చర్చించే తేదీని సభ్యులందరికీ తెలియజేస్తానని చెప్పారు. మరోవైపు మణిపూర్ అంశంపై పార్లమెంటు ఉభయ సభలకు తీవ్ర అంతరాయం కలుగుతూనే ఉంది. ఈ అంశంపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## రాజీనామా చేసే సమస్యే లేదు

- మొదటి పేజి తరువాయి
చేస్తారని ప్రచారం జరుగుతోం ది. అయితే, ఈ ప్రచారాన్ని సీఎం బీరేన్ సింగ్ కొట్టిపారేశారు. తాను రాజీనామా చేసే సమస్యే లేదని తేల్చిచెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ కార్యకర్తనని, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రినని అన్నారు. పార్టీ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే విధేయతగల కార్యకర్తనని వివరించారు. అధిష్ఠానం ఆదేశిస్తే పదవి నుంచి తప్పుకుంటానని వివరించారు. మణిపూర్ లో హింసకు, అల్లర్లకు కారణం అక్రమంగా వలస వచ్చిన వారేనని ఆరోపించారు.రాష్ట్రంలో మైతేయిలు, కుకీలతో పాటు 34 తెగల ప్రజలు ఐకమత్యంగా నివసిస్తున్నారని చెప్పారు. మే 3న నిర్వహించిన గిరిజన తెగల ర్యాలీ వల్లే రాష్ట్రంలో హింస చెలరేగిందని, డ్రగ్ స్మగ్లర్లు కూడా ఈ అల్లర్లకు కారణమని చెప్పారు. ప్రస్తుతం తన దృష్టి అంతా రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంపైనే ఉందని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం, ఆర్మీ బలగాలు రాష్ట్రంలో శాంతి స్థాపనకు కృషి చేస్తున్నాయని వివరించారు. త్వరలోనే రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొంటుందని చెప్పారు.

## ఎన్డీయేలో ఉన్న మూడు బలమైన పార్టీలు ఇవే

బీజేపీపై శివసేన (యూబీ టీ- ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) అధినేత ఉద్ధవ్ థాకరే మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో ఉన్న మూడు బలమైన పార్టీలు ఈడీ, ఐటీ, సీబీఐ అని ఆయన ఎద్దేవా చేశారు. సామ్నా పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బీజేపీపై థాకరే మండిపడ్డారు. ఓవైపు మణిపూర్ జాతుల మధ్య వైరంతో రగిలిపోతుంటే ఇంత వరకు ప్రధాని మోదీ అక్కడకు వెళ్లలేదని విమర్శించారు. అక్కడకు వెళ్లే ఆలోచనలో కూడా ఆయన లేరని దుయ్యబట్టారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్డీయే సమావేశంపై థాకరే స్పందిస్తూ... ఎన్నికలు సమీపించినప్పుడు వారికి అది ఎన్డీయే ప్రభుత్వంగా ఉంటుందని... ఎన్నికలు పూర్తి కాగానే మోదీ ప్రభుత్వంగా మారిపోతుందని విమర్శించారు. ఎన్డీయేలో 36 పార్టీలు ఉన్నప్పటికీ... ఈడీ, ఐటీ, సీబీఐ మాత్రమే బలమైన పార్టీలని చెప్పారు. ఎన్డీయేలోని కొన్ని పార్టీలకు కనీసం ఒక్క ఎంపీ కూడా లేరని ఎద్దేవా చేశారు. యూనిఫామ్ సివిల్ కోడ్ పై థాకరే స్పందిస్తూ... చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పినప్పుడు... అవి నీతిపరులైన బీజేపీ నేతలను తొలుత శిక్షించాలని అన్నారు. థాకరే కుటుంబం ఉన్న పార్టీనే అసలైన శివసేన అని చెప్పారు.

## ఇది మోదీ ఇస్తున్న హామీ

- మొదటి పేజి తరువాయి
సందర్భంగా మాట్లాడుతూ... భారత దేశంలో మౌలిక సదుపాయాల్లో మార్పు వచ్చిందని, తూర్పు నుండి పడమరకు, ఉత్తరం నుండి దక్షిణం వరకు ఎన్నో సౌకర్యాలు వచ్చినట్లు చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు బ్రిడ్జి, అతి పొడవైన సొరంగం దేశంలో ఉన్నాయన్నారు. అత్యంత ఎత్తైన మోటార్ రోడ్డు, అతిపెద్ద స్టేడియం, అత్యంత పెద్ద విగ్రహం మన వద్దనే ఉన్నాయన్నారు. బీజేపీ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ పదో స్థానంలో ఉందని, రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. మూడోసారి గెలిచాక ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని, ఇది మోదీ ఇస్తున్న హామీ అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చాక 60 ఏళ్లలో 20,000 కిలో మీటర్ల రైల్వే లైన్ ను మాత్రమే విద్యుద్ధీకరిస్తే.. గత తొమ్మిదేళ్లలో తాము 40,000 కిలో మీటర్ల రైల్వే లైన్లను విద్యుద్ధీకరించామని, ఇప్పుడు ప్రతి నెల 6 కిలో మీటర్ల మెట్రో లైన్ ను పూర్తి చేస్తున్నామన్నారు. 4 లక్షల కిలో మీటర్ల మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. విమానాశ్రయాల సంఖ్య 150కి చేరుకుందన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో మహిళలు, బాలికల మిస్సింగ్ వివరాలు వెల్లడించిన కేంద్రం

- మొదటి పేజి తరువాయి
బాలికలు, 56,773 మంది మహిళలు ఉన్నట్లు తెలిపింది. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మహిళల మిస్సింగ్ కేసులు పెరుగుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2019 నుండి 2021 మధ్య 7,928 మంది బాలికలు, 22,278 మంది మహిళలు అదృశ్యమైనట్లు తెలిపారు. 2019లో 2,186 మంది బాలికలు, 6,252 మంది మహిళలు, 2020లో 3,374 మంది బాలికలు, 7,057 మంది మహిళలు, 2021లో 3,358 మంది బాలికలు, 8,869 మంది మహిళలు అదృశ్యమైనట్లు తెలిపింది. తెలంగాణ విషయానికి వస్తే అదే మూడేళ్ల కాలంలో 8,066 మంది బాలికలు, 34,495 మంది బాలికలు మిస్సింగ్ అయినట్లు తెలిపింది. 2019లో 2,849 మంది బాలికలు, 10,744 మంది మహిళలు, 2020లో 2,232 మంది బాలికలు, 10,917 మంది మహిళలు, 2021లో 2,994 మంది బాలికలు, 12,834 మంది మహిళలు అదృశ్యమైనట్లు తెలిపింది.

## హైదరాబాద్‌లో రెడ్ అలర్ట్..

**హైదరాబాద్** : హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షం నేపథ్యంలో హైదరాబాద్ వాసులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. ఈ మేరకు నగరంలో హైఅలర్ట్ జారీ చేసింది. నగరవాసులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ఏదైనా అవసరమైతే 9000113667, 040-21111111 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. నగరవాసులకు ఎస్సెమ్మెస్ లు పంపించి జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. సోషల్ మీడియా, మీడియా ద్వారా అప్రమత్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వాయుగుండం ప్రభావంతో బుధ, గురువారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న ఇరవై నాలుగు గంటల్లో తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశముందని వెల్లడించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచించారు. ఇదిలా ఉండగా, భారీ వర్ష సూచన నేపథ్యంలో ఐటీ ఉద్యోగుల పనివేళల్లో మార్పులు చేసిన విషయం తెలిసిందే. లాగ్-ఔట్ ను మూడు ఫేజ్ లుగా విభజించింది. దీనిని తొలుత ఈ రోజు వరకు పరిమితం చేయగా, ఇప్పుడు ఆగస్ట్ 1 వరకు పొడిగించారు. మూడు దశల్లో ఐటీ ఉద్యోగులు లాగ్-ఔట్ కావాలి. ఐకియా నుండి సైబరాబాద్ టవర్స్ వరకు ఉండే ఐటీ కార్యాలయాలు సాయంత్రం మూడు గంటలకు, ఐకియా నుండి బయో డైవర్సిటీ, రాయదుర్గం వరకు ఉంటే కార్యాలయాలు సాయంత్రం గం.4.30కు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఉండే ఐటీ కార్యాలయాల ఉద్యోగులు సాయంత్రం మూడు గంటలకు లాగ్ ఔట్ చేయాలని సూచించారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
27 జూలై 2023
www.subhatelangana.in


## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పునందేశ్వరి మరియు రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు




**శుభ తెలంగాణ :**ఈరోజు విజయవాడ రాష్ట్ర పార్టీ ఆఫీస్ నందు జరిగిన రాష్ట్ర బిజెపి అన్ని మోర్చాల రాష్ట్ర నాయకులతో నూతనంగా రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టిన గౌరవనీయులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి తో సమావేశంలో పాల్గొన్న నేను నాతోపాటు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బిట్ల శివ నారాయణ మరియు ఓబీసీ మోర్చా రాష్ట్రముఖ్య నాయకులు

ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి కొరకు మరియు రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని ఢీకొనే విధంగా పలు కీలక సూచనలు చేసినారు

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి జోగి రమేష్ మీద నిప్పులు చెరిగిన రాజా రమేష్



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా జూలై 27 :**

- చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.
- జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ మాట్లాడుతూ
- 151 మంది ఎమ్మెల్యేలు.....25 మంది మంత్రులు.... 22 మంది ఎంపిలున్న అతి పెద్ద ప్రాంతీయ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.
- అలాంటి అతి పెద్ద అవినీతి పార్టీ కి చెందిన మంత్రులు....ఆ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో నిన్న జరిగిన ఒక డబ్బా కార్యక్రమంలో .
- మా నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ ని పిచ్చి కుక్క అంటూ మంత్రి జోగి రమేష్ అనడం ఆ పక్కనే ఉన్న సీఎం వైఎస్ జగన్ చిరునవ్వులు చిందించడాన్ని జనసేన పార్టీ చిలకలూరిపేట తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు .
- ఇంగ్లీష్ లో యాష్ అంటే బూడిద అని అర్థం.అందుకే ఇంగ్లాండ్ , ఆస్ట్రేలియా దేశాల మధ్య జరిగే ట్రోఫీకి యాషెస్ సిరీస్ అని పేడతారు.అంటే ఫలితం తేలదు అని అర్థం .అలాగే జోగి అంటే బూడిద అని అర్థం. ఇలాంటి బూడిద కుక్క జోగి రమేష్ గాడు 2009లో కేవలం 11 వందల మెజార్టీ గెలిచిన ఈ ముండ.....ని 2014లో చిత్తు చిత్తుగా ఓడించారు.
- పెదన ప్రజలు ఒక సారి చూద్దాం అని మళ్లీ 2019లో అందులోనూ కాపులు అధికంగా ఉండే నియోజకవర్గంలో గెలిపించారు.
- గతంలో ఓట్ల కోసం ఇదే పవన్ కళ్యాన్ అభిమానులు,నాయకుల ఇళ్ల దగ్గరకు వెళ్లి ఈ ఒక్క సారికి నన్ను గెలిపించండి ...అని 2019లో పెదన ప్రజల దగ్గరకు వెళ్లి పెడ బొబ్బలు పెట్టి ఏడిస్తే ఈ ముండను గెలిపించారు.
- అలాంటి జోగి రమేష్ గాడు ఈ రోజు పవన్ కళ్యాన్ ని పిచ్చి కుక్క అనడం హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు.
- ఒక్క చోట కూడా గెలవలేదు అని మీరే అంటారు.... గుర్తు లేని పార్టీ అని మీరే అంటారు మరి అలాంటి వాడి గురించి మీరెందుకు రా అంతా భయపడుతున్నారు.
- మీరు చేసుకునే ప్రభుత్వం కార్యక్రమం లో కూడా మా నాయకుడి గురించి విమర్శించేంత టైం తీసుకుంటున్నారంటే...... ఒరేయ్ వెధవల్లారా మిమ్మల్ని మా పవన్ కళ్యాణ్ ఎంత లా భయపెట్టారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం....
- .ఇలాంటి సన్నాసి మంత్రులంతా తమ తమ శాఖల మీద పట్టుసాధించడం మానేసి పవన్ కళ్యాణ్ పెళ్లిళ్ళ మీద పట్టుబిగించారు....అందుకు కదరా మిమ్మల్ని మోడీ ఛీ పోంర్రా అని కుక్కలను విదిల్చినట్లు విదిలించినా....పొత్తు కోసం ప్రయత్నిస్తున్నారు.
- కానీ ఈరోజు మేము గర్వంగా చెప్పగలుగుతున్నాం మా నాయకుడు జాతీయ నాయకుడు. ఒక్క సీటు లేకపోయినా కనీసం ఎమ్మెల్యే కూడా కాకపోయినా....ఇవాళ ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉండా సాక్షాత్తు ఈ దేశ ప్రధాని సరసనన నిలబడ్డారు.
- ఇదేరా జనసేన కున్న నిజాయితీ..... మీరంతా అవినీతి పరులు కాబట్టి.... మీరంతా పొలిటికల్ బ్రోకర్లు కాబట్టి....మిమ్మల్ని గేటు బయటే నిలబెడుతున్నారు.
- ఇప్పటికైనా మీ పార్టీ క్యారెక్టర్ ఏంటి.....మా నాయకుడి క్యారెక్టర్ ఏంటి అనేది అర్థం చేసుకోండి అని అన్నారు.
- ఇకనైనా ఇలాంటి చౌకుబారు మాటలు మానుకొని ఈ రాష్ట్రప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.
- ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, లీగల్ సెల్ తోట రామాంజనేయులు, చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు షేక్ మునీర్ హసన్, పసుపులేటి సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిపూర్ ఘటనపై కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలి బీఎస్పీ...



**దేవరకొండ, జూలై 26,(శుభ తెలంగాణ)**బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మాణిపూర్ రాష్ట్రం లో జరుగుతున్నా హింసాత్మాక ఘటనల నేపథ్యంలో స్థానిక డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ హాజరై మాట్లాడుతూ గత 4నెలలుగా హింసాత్మాక ఘటనలు జరుగుతున్నా డబలింజన్ సర్కార్ అయిన బీజేపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఎందుకు నోరు మేదపడం లేదని,ఆ ఘటనలు ఆపడానికి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమై, బీజేపీ ఆర్ఎస్ఎస్ కావాలని మైతి వర్గాలను కుకి వర్గాలపై వాసికొల్పి ప్రపంచ దేశలా ముందు తలదించుకునే మోదీ సర్కార్ చేసింది అని తెలిపారు.అందరు చూస్తుండగా మహిళలను, పిల్లలను,చిత్ర హింసలకు గురిచేస్తూ హత్యలు, హత్యాచారాలు,మానభంగాలు చేస్తు,కుకి వర్గాలపై దండయాత్ర చేస్తు దొరికిన వారిని దొరికినట్టు చంపుతున్నా స్థానిక ప్రభుత్వం వారిపై కనీసం చర్యలు తీసుకోకపావడం చాలా దారుణమైన విషయమని తెలిపారు .ఈ దేశంలో మోదీ సర్కార్ వచ్చిన తర్వాత బహుజనులకు రక్షణ లేదని, అదేవిదంగా మైనార్టీ వర్గాల ప్రజలకు కనీస రక్షణ కరువైంది అని, మైనార్టీ వర్గాలను అణిచివేయ్యాలని ఆర్ఎస్ఎస్ బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం అని తెలిపారు. ప్రజాస్వామ్యం బద్దంగా, భారత రాజ్యాంగం విలువలకు కట్టుబడి పని చెయ్యాల్సిన ప్రభుత్వం, పౌరులకు కనీస స్వేచ్ఛ, సమంత్వం ఇయ్యకుండ అణచివేత దొరనితో పాలన సాగిస్తున్నారని తెలిపారు. వేచి స్థానిక ఎన్నికల్లో నియంతలాగా పనిచేస్తున్న డబలింజన్ సర్కార్ కావాలని కోరుకుంటూన్న మోదీ ప్రభుత్వన్ని చిత్తూ చిత్తుగా ఓడించాలని, లేకపోతే మతోన్మాదుల దాడులు పెరిగి, మైనారిటీ వర్గాల ప్రజలకు దేశంలో రక్షణ కరువైతది అని కోరారు .ఈ కార్యక్రమం లో సలహాదారులు డా. రాజారావు, నియోజకవర్గం మహిళా కన్వీనర్ లలిత, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఎర్ర యాదయ్య,బాలు నాయక్, మొగులయ్య, యాదగిరి, ఇమ్రాన్, బాలకృష్ణ, భరత్,సైదులు, తదితరులు పాల్గొన్నరు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన



**జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ సిద్ధూ రావణ్....**

**జహీరాబాద్, జులై 26,(శుభ తెలంగాణ)**జహీరాబాద్ నియోజకవర్గం లో కార్గిల్ దివాస్ రోజును జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ (బీఎస్పీ) అసెంబ్లీ ఇంచార్జ్ సిద్దు రావణ్ కార్గిల్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం జరిగింది. సిద్దు రావణ్ మాట్లాడుతూ నేడు కార్గిల్ అమరవీరులను స్మరించుకోవడం ఎంతో మంచిది అని తెలియజేస్తూ అదే విధంగా దేశంలో దేశాన్ని రక్షించడానికి జవాన్లు పోరాటం చేస్తుంటే వాళ్ళ భార్యలకు , మహిళలకు పిల్లలకు,ఈ దేశంలో కనీస రక్షణ లేకుండా పోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ప్రభుత్వం స్పందించి శాంతిభద్రతలను కాపాడాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో గోపాల్ ముదిరాజ్ (అద్వకేట్) బీఎస్పీ నాయకులు బాబురావు సీనియర్ నాయకులు, రాజు, ప్రదీప్ ,యాదగిరి ,మోజెస్ ,బన్నీ ,అరుణ్ గోపాల్ ,నూతనంగా పార్టీలో చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష - ప్రతి కుటుంబానికి రక్ష




**శుభ తెలంగాణ ఒంగోలు జూలై26:**ఇందిరా కాలనీ,పేర్నమిట్ట,శాంతి నగర్ ఉన్నటువంటి అన్ని సచివాలయం కలిపి నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గంగాడ సుజాత స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ఆర్జీదారులచే మంజూరు చేసినటువంటి 11రకాల అధికారిక ధృవీకరణ పత్రాలును ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో నగర మేయర్ సుజాత మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 99% మేనిఫెస్టోను అమలు చేయడమే కాకుండా ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి రెండు సమాంతరంగా చేపడుతూ రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరుస్తూ గొప్ప సుపరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి.

గత ప్రభుత్వం నిరక్ష్యం మూలంగా రాష్ట్ర ప్రజలకు జరిగిన అన్యాయానికి పరిష్కారం చూపిస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాల అందజేయడానికి తీసుకు వచ్చినదే జగనన్న సురక్ష కార్యక్రమం ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు, తదితరులు ,పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్...




**జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ సిద్ధూ రావణ్**

**జహీరాబాద్,జూలై 26(శుభ తెలంగాణ)**జహీరాబాద్ నియోజకవర్గం లో రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మాహారాజ్ రిజర్వేషన్ల ను ప్రకటించిన రోజును జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ సిద్దు రావణ్ మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో ఛత్రపతి సాహు మహారాజ్ బహుజనులు వెనుకబడడం చూసి వారి బాగుకోసం రిజర్వేషన్లను మొట్టమొదటిసారిగా ప్రకటించడం జరిగింది .ఈ రిజర్వేషన్లు ఉంటేనే బహుజనులు ఆర్థికంగా ముందుకు వెళ్లగలుగుతారని ఆర్థికంగా బలపడతారని అభివృద్ధి సాధిస్తారని రిజర్వేషన్లను ప్రకటించడం జరిగింది అని తెలియజేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లను నీరుగారిచే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు రిజర్వేషన్ల నేపంతో ప్రభుత్వ ఉద్యోగాలు గాని బ్యాక్లాగ్ ఉద్యోగాలు గాని ప్రకటించడం లేదు ప్రభుత్వ సంస్థలు అన్నింటిని ప్రైవేటు పరంచేస్తూ ముందుకెళ్తున్నారు ఈ విధంగా రిజర్వేషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని హెచ్చరించారు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను ప్రకటించి రిజర్వేషన్ వ్యవస్థను పటిష్టపరిచి బహుజనులకు న్యాయం జరిగే విధంగా ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఝరాసంగం మండలానికి సంబంధించిన యువకులు బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను నచ్చి పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబురావు సీనియర్ నాయకులు, రాజు, ప్రదీప్ ,యాదగిరి ,మోజెస్ ,బన్నీ ,అరుణ్ గోపాల్ ,నూతనంగా పార్టీలో చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకృతి సేవ - విద్యా సేవ ప్రకృతిని కాపాడితే ప్రాణం నిలుస్తుంది.

**వాసవిక్లబ్ ఒంగోలు సిటిజెన్స్ అధ్యక్షులు చీదెళ్ల వేంకట ప్రసాద్.**




**శుభ తెలంగాణ ఒంగోలు జూలై26:**ప్రాణవాయువును అందించి చెట్లు జీవరాశుల ప్రాణం నిలుపుతాయని, పర్యావరణ సమతుల్యత ఉన్నప్పుడే ఆరోగ్యం, సంతోషం మెండుగా లభిస్తాయని దానికై ప్రతి ఒక్కరూ పర్యావరణ హితకారులుగా తమవంతు కృషి చేయాలని, వానిలో భాగముగా చెట్లు నాటి సామాజిక వనాలు పెంచేటట్లుగా కృషిచేయాలని వాసవిక్లబ్ ఒంగోలు సిటిజెన్స్ అధ్యక్షులు చీదెళ్ల వేంకట ప్రసాదు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పివిఆర్ మునిసిపల్ బాలుర ఉన్నతపాఠశాలలో వాసవిక్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు పాలకుర్తి గాయత్రి పిలుపు మేరకు, జిల్లా గవర్నర్ ఊటుకూరి ఉమ అన్నపూర్ణ ఆదేశానుసారం ప్రకృతి సేవ మరియు విద్యాసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులు 100 మందికి నోటు పుస్తకాలు మరియు స్కూల్ ఆవరణలో వివిధ రకాలైన పండ్ల మొక్కలు నాటారు. మరియు మెరుగైన నలుగురు విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భముగా క్లబ్ అధ్యక్షులు చీదెళ్ల వేంకట ప్రసాద్ మాట్లాడుతూ తొలకరి సమయంలో ప్రకృతి సేవ చేయాలని, ఆ ప్రకృతి సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేవిధముగా కార్యక్రమం నిర్వహించాలని వాసవిక్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షురాలి పిలుపుతో ఈ కార్యక్రమం విద్యార్థుల సమక్షంలో మరియు స్కూలు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో నిర్వహించామని, మరియు వాసవి క్లబ్స్ కేంద్ర కమిటి సరస్వతీ పథకం, విద్యా దీవెన నోట్ పుస్తకాలను పంపి విద్యాసేవ గా పంపిణీ చేయాలని కోరారు. కనుక ఈ రెండు కార్యక్రమాలను స్కూల్ లో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యం. రాధిక మాట్లాడుతూ వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ వారు విద్యార్థుల చేత మొక్కలు నాటించి, విద్యార్థులను ప్రకృతి రక్షణ, పర్యావరణ సంరక్షణ లో భాగం చేస్తూ, ప్రకృతి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపే కార్యక్రమం నిర్వహించడమే కాకుండా విద్యా సేవ కింద ప్రతి ఒక్క విద్యార్థికి నోటు పుస్తకం, పెన్నులు బిస్కెట్ ప్యాకెట్ అందించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. రాబోయే రోజుల్లో వీరు విద్యార్థులకు ఉపయుక్తమైన మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో సామాజిక పరివర్తనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో క్లబ్ రీజన్ చైర్మన్ దర్శి మనోహర్ చంద్రశేఖర్, జిల్లా అధికారి గుర్రం రంగనాథ్, జోన్ చైర్మన్ చలువాది సత్యనారాయణ, క్లబ్ కార్యదర్శి యేల్చూరి నగేష్ గుప్తా, కోశాధికారి భూమా శ్రీనివాసులు, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాధారమణ గుప్తా జంధ్యం, మరియు స్కూల్ ఉపాధ్యాయులు పీవీ నారాయణ, ఎన్ స్టాలిన్, ఎస్ వెంకటేశ్వర్లు, జి శ్రీనివాస్ మరియు ధనిశెట్టి రామునాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులు సమస్యలు గురించి సజ్జల ను కలిసిన బొట్లారామారావు

**50 సంవత్సరములు నిండిన గొర్రెల కాపరి వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి**

**ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా 90 శాతం రాయితీ తో పశువుల షెడ్లను మంజూరు చేయాలి**

**శుభ తెలంగాణ ఒంగోలు జూలై26:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి గారిని ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకముదారుల సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ బొట్లా రామారావు కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని గొర్రెలు, మేకలు పెంపకం వృత్తి దారులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని, పశువులు రక్షణ కొరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 90 శాతం రాయితీ తో షెడ్లు మంజూరు చేయాలని, ఎన్ సీ డీ సీ గ్రాంట్ ను విడుదల చేసి, ఈ పథకము ద్వారా రుణాలును 50 శాతం సబ్సిడీ తో గొర్రెలు యూనిట్లు మంజూరు చేసేలా ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పించాలని, జీవాలకు నట్టల నివారణ మరియు డీ వార్మింగ్ మందులను సకాలంలో నిర్ణీత క్రమం తప్పకుండా అందించాలని సజ్జల రామకృష్ణారెడ్డి గారికి వినతి పత్రం ద్వారా కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ షెడ్లునిర్మాణం, పెన్షన్ల మంజూరు విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్తాము అని అన్నారు.



# సామాన్యుడికి లబ్ధి చేకూర్చని సర్కార్ ఎవరికోసం



- పేదలకు పనికిరాని ప్రభుత్వం అవసరమా
- అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలి
- జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం
- డబుల్ బెడ్ రూమ్ లు ప్రజలను మభ్య పెట్టేందుకే కట్టారా
- జిలుకర రవికుమార్ (పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు)

**శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం సామాన్య ప్రజలకు లబ్ధి చేకూర్చని సర్కారు సామన్య ప్రజలకు అవసరమా అని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం ప్రశ్నించారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని మండల కార్యాలయం ముందు అర్హులైన పేదలందరికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్ధయ్య, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ సోమారపు ఉపేందర్ పాల్గొన్నారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరిన బాధితులతో కలిసి పాలకుర్తి మండల తహశీల్దార్ పాల్ సింగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ నీర్మాలరత్నం మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఎవరికి కూడా కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా ఉంచడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మభ్య పెట్టడానికేనా ఈ నిర్మాణాలు చేపట్టిందని ప్రశ్నించారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో నిరుపేదలు నిలువ నీడ లేకుండా ఉన్న పరిస్థితిలో భారీ వర్షాలకు తలదాచుకోడానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి వెళ్తే నిర్దాక్షిణ్యంగా వారిని తరిమికొట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. వెంటనే గూడూరు గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందజేయాలని, లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవి కుమార్ మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో దొంగల పాలనా కొనసాగుతోందని ఆరోపించారు. అర్హులైన వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించకుండా కాలయాపన చేసి వచ్చే ఎన్నికలలో లబ్ధి పొందాలనుకుంటున్న స్థానిక మంత్రి ఎర్రబెల్లికి పేదలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే గూడూరు గ్రామంతో పాటు మిగిలిన అన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు పడమటింటి భాస్కర్, పాలకుర్తి మండల అధ్యక్షులు చెరిపెల్లి కుమార్, రాయపర్తి మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నలూరు విద్యుత్ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు

- 15 రోజుల్లో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేస్తానని చెప్పిన %ఖాజు% రమేష్ బాబు గారు
- పైరెడ్డిపాలెం గ్రామ ప్రజలందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుంది



**శుభ తెలంగాణ పొన్నలురు జూలై26:** ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలంలో పైరెడ్డిపాలెం గ్రామంలో మండల అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ బృందం పర్యటించి ప్రజా సమస్య తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా పైరెడ్డిపాలెం గ్రామంలో నల్లగంగు వెంకటేశ్వర్ రెడ్డి గారి ఇంటి వద్ద విద్యుత్ స్తంభం పాతది అయిఉండటం వలన, విపరీతమైన గాలులు మరియు వర్షాలు పడితే కచ్చితంగా విద్యుత్ స్తంభం పడిపోయి ప్రజలకు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది, ఆ పాత విద్యుత్ స్తంభాన్ని తీసివేసి దాని ప్లేస్ లో మరో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పొన్నలూరు విద్యుత్ అధికారి రమేష్ బాబు గారికి ఈరోజు జనసేన పార్టీ నుండి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, 15 రోజుల్లో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొరడ్ల సుబ్రహ్మణ్యం నాయుడు, కర్ణ తిరుమలరెడ్డి, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, శ్రీను, సాయి, భార్గవ్, పీటర్, రవి, మధు రెడ్డి మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## బీసీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపు - నందికనుమ బ్రహ్మయ్య

**శుభ తెలంగాణ కొండపి జూలై26 :** నేడు ఒంగోలులో జరిగే బీసీ సదస్సును జయప్రదం చేయాలని ఒంగోలు పార్లమెంట్ బీసీ అధ్యక్షలు నందికనుమ బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల బీసీ సంఘాల అధ్యక్షులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళ రథసారథి నారా లోకేష్ చెప్పటిన యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలు లో (వెనుకబడిన కులాల సమ్మేళనం) బీసీ కులాల ఆత్మీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం బీసీ లను వేదిస్తుందన్నారు. టీడీపీ సీనియర్లు అయిన అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అయ్యన్న పాత్రుడు లాంటి నేతలపై అక్రమ కేసులు బనయించి వేధింపులకు పాల్పడిందన్నారు. అదే విధంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులపై అక్రమ కేసులు పెట్టడంతో పాటు వారి జీవన శైలిని దెబ్బ తీసిందన్నారు. యువనేత నారా లోకేష్ చెప్పటిన యువగళం పాదయాత్రలో బీసీ లకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించడంతోపాటు, జనాభా దామాషా ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పడం బీసీ పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ని తెలియజేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బడిగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలవడం తధ్యమని, ఇదే ఉత్సాహంతో 2024లో చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా చేయాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బీసీ సంఘాల అధ్యక్షులు కుర్రా మాల్యాద్రి, మొరుబోయిన మాల్యాద్రి, రామనబోయిన తిరుపాలు, కల్లగుంట రామారావు, గెత్తేబోయిన మల్లికార్జున, వెంకటేశ్వర్లు, ముచ్చు మాల్యాద్రి, ముచ్చు అదెయ్య, కల్లగుంట రమేష్, మాలకొండయ్య తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దింతనపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన భాష్యం ప్రవీణ్



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 26:**ఈ రోజు చిలకలూరిపేట నియోజకవర్గం దింతెనపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవరపు చౌదరి మాజీ సర్పంచ్, అత్తోట శ్రీనివాసరావు ఈ మాజీ సర్పంచ్, అత్తోట సాంబశివరావు,చంద్రకలారావు, కొదారి యోహాను ఇతర నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసిస్ట్ సంస్థ అధినేత జాష్టి రంగారావుని..జాష్టి కృష్ణ హరీష్ మర్యాదపూర్వకంగా కలిసిన భాష్యం ప్రవీణ్ కుమార్



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట )జులై 26:**ఈ రోజు చిలకలూరిపేట లో అసిస్ట్ సంస్థ అధినేత జాష్టి రంగారావు , జాష్టి కృష్ణ హరీష్ (కిన్ను) మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పావులూరి శ్రీనివాసరావు కుర్రా అప్పారావు కొండ్రగుంట శ్రీనివాసరావు పొన్నం రామాంజనేయులు గాలం కోటేశ్వరరావు దివ్వెల వెంకట రత్నం దగ్గుమల్లి కోటేశ్వరరావు గంజి మోహన్ పుల్లగూర సునీల్ పుల్లగూర భక్తవత్సలం , పండు శ్రీను మాలెంపాటి శ్రీనివాసరావు గొట్టిపాటి రామారావు పి.శివ శంకర్ షేక్ అబ్దుల్ మజీద్ కాటా శ్రీధర్ , చుండి సురేష్ కె.వసంత్ గారు, గోపి %ఖాం% ఖాదర్ వలి గోపిదేశీ వెంకట్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మణిపూర్ ఘటనలో నగ్నంగా నడిపించింది మహిళలను కాదు భారత దేశ పరువును:-డీబీహెచ్ పీయస్ మహిళా అధ్యక్షురాలుగొట్టెముక్కల సుజాత



**శుభ తెలంగాణ యర్రగొండపాలెం ఇంఛార్జి జూలై26:** మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించడం భారత దేశ పరువును దిగజార్చడమేనని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టెముక్కల సుజాత అన్నారు. ఈరోజు యర్రగొండపాలెంలో విలేకరుల సమావేశంలో సుజాత మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగించడం మరియు మారణహోమానికి పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టెముక్కల సుజాత అన్నారు. స్థానిక యర్రగొండపాలెం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుజాత మాట్లాడుతూ మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగింపు చేయడం,హత్యలు,ఇళ్ళను దగ్ధం చేయడం,ప్రజలను సజీవ దహనం చేయడం మరియు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించడంలో కేంద్రప్రభుత్వం మరియు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ ఘటనపై పార్లమెంట్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ఎంపీలు మణిపూర్ ఘటనలపై కేంద్రప్రభుత్వాన్ని ఏకదాటిగా ప్రశ్నిస్తుంటే ఆంధ్రప్రదేశ్ లోని ఎంపీలు మాట్లాడకపోవడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులలో ఇరికిస్తారేమోనని ఆంధ్రా ఎంపీలు భయపడుతున్నారని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళిత బహుజనులపై దాడులు ఎక్కువయ్యాయని ప్రధాని మోడీ ఎన్నికలపై పెట్టిన శ్రద్ధ పాలనపై పెట్టడం లేదని ఒక రాష్ట్రంలో శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొని రాలేని బిజెపి ప్రభుత్వం దేశాన్ని పాలించే అర్హతను కోల్పోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ రవినాయక్ , రాంబాబు ,లక్ష్మినాయక్ లు పాల్గొన్నారు.

## ఏలూరు గ్రామంలో శివాలయంలో

### స్వామివారు దర్శనం తీసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు దొప్పలపూడి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భాష్యం ప్రవీణ్ కుమార్



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 26:**ఈ రోజు చిలకలూరిపేట నియోజకవర్గం వేలూరు గ్రామంలో పర్యటించి శివాలయంలో స్వామి వారిని దర్శించికుని అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి రాజేష్ గారిని మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండ్రగుంట కోటేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ భాష్యం ప్రవీణ్
ఈ కార్యక్రమంలో పావులూరి శ్రీనివాసరావు కుర్రా అప్పారావు కొండ్రగుంట శ్రీనివాసరావు కట్టా వేణు కట్టా కిషోర్ మలినేని సీతారామయ్య చిలుకూరి హనుమంతరావు చుండి సురేష్ యడవల్లి మోహన్ రావు కట్టా వెంకటేశ్వర్లు కందేటి శేషయ్య , కట్టా సురేష్ కట్టా అంకమ్మ కందిమల్ల సత్యం , కొండ్రగుంట దేవయ్య కందిమల్ల చిన్న షేక్ సలాం షేక్ రజాక్ , షేక్ జాఫర్ గ పొన్నం రామాంజనేయులు గాలం కోటేశ్వరరావు ,దివ్వెల వెంకట రత్నం దగ్గుమల్లి కోటేశ్వరరావు గంజి మోహన్ , పుల్లగూర సునీల్ పుల్లగూర భక్తవత్సలం పండు శ్రీను , మాలెంపాటి శ్రీనివాసరావు గొట్టిపాటి రామారావు పి.శివ శంకర్ షేక్ అబ్దుల్ మజీద్ ,కాటా శ్రీధర్ చుండి సురేష్ , కె.వసంత్ గోపి , %ఖాం% ఖాదర్ వలి గోపిదేశీ వెంకట్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నారా ఫౌండేషన్ అన్న క్యాంటీన్ లో భాష్యం ప్రవీణ్ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం...



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 26:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని వారాలుగా నిర్వహిం చబడుతున్న అన్న కాంటీన్ ను సందర్శించిన భాష్యం ప్రవీణ్, ఈరోజు వారి చేతులమీదుగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రంలో పావులూరి శ్రీనివాసరావు, కుర్రా అప్పారావు, కొండ్రగుంట శ్రీనివాసరావు, గంజి మోహన్, పొన్నం రామాంజనేయులు, గాలం కోటేశ్వరరావు, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పావులూరి పిచ్చియ్య, పుల్లగూర జాన్, ఎలికా రాఘవులు, బిరుదు చిన్నకోటేశ్వరరావు, పుల్లగూర సునీల్, పుల్లగూర భక్తవత్సలం, పండు శ్రీను, మాలెంపాటి శ్రీనివాసరావు, గొట్టిపాటి రామారావు, పి శివ శంకర్, షేక్ అబ్దుల్ మజీద్, కాటా శ్రీధర్, చుండి సురేష్, కె వసంత్, గోపి, షేక్ ఖాదర్ వలి, వంకాయలపాడు కబాలి, వంకాయలపాడు సుభాని, గోపిదేశీ వెంకట్, కాండ్రు సాయి కృష్ణ, పావులూరి యశ్వంత్, మందపల్లి శ్రీకాంత్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యే గా పోటీ చేస్తా

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఐవీ రెడ్డి



**గిద్దలూరు జూలై 26 శుభ తెలంగాణ :**గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో ఐవీ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే గిద్దలూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి తరపున తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తెలియజేశారు.అలాగే అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా తన పూర్తి మద్దతు సహాయ సహకారాలు అందిస్తానని పార్టీని వీడనని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరల చేయాలనేది తన యొక్క ఆశయం అని తెలియజేశాడు.అలానే తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో గతంలో మూతపడిన కాగితాల పరిశ్రమను పునరుద్ధరిస్తాను దానివలన 5000 మందికి కార్మికులుగా ఉపాధి కల్పించే అవకాశం ఉందని దీనిపై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి గతంలోనే నేను లేక కూడా రాసానని తెలిపారు.అలానే గిద్దలూరు తాగునీటి సమస్య గుండ్ల మోటు ప్రాజెక్టు పూర్తి అయితే త్రాగునీటి సమస్య ఉండదని ప్రాజెక్టు పూర్తి చేస్తానని తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి



**శుభ తెలంగాణ :**రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు.
వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ... బొమ్మినేని సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి బోయిని చిన్న కుమార్ తల్లి బోయిని యాకమ్మా ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను. అనారోగ్యంతో మరణించిన వెంకటాచారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మరియు లింగాల కొమురయ్య (ఆటో) తల్లి లింగాల ఉప్పలమ్మా ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబలకు ఆర్థిక సహాయం అందించిన. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి %డ% ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
ఈ కార్యక్రమంలో మంత్రిగారితో మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయానికి మేం సిద్ధం,...గోనెల నాని

సహాయకచర్యలు ,పునరావసానికి

**బూర్గంపహాడ్ జులై 27 శుభ తెలంగాణ :**బూర్గంపహాడ్ మండలం లో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు,కష్టాలు ఉన్నా ముందు యువతకు గుర్తు వచ్చే పేరు బూర్గంపహాడ్ గోనెల నాని.కష్టకాలంలో ఆపద్బాంధవుడిగా,గోదావరి వరదల సమయంలో కూడా అదే తరుణంలో సహాయ సహకారాలు అందించే ప్రధాన బృందం గొనెల నాని బృందమే అని అందరికీ తెలిసిందే వరదల్లో చిక్కుకున్న వారిని వడ్డుకు చేర్చడం,పునరావాస కేంద్రాల వద్ద వసతులు దగ్గరుండి చేయడం,వరద బాధితులకు ఉచిత వాహనాలతో వారిని వారి సామాగ్రిని పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి ఎన్నో సేవలు గొనెల నాని మరియు వారి మిత్ర బృందంతో నే సాధ్యం అని చెప్పుకోవచ్చు ఇగ ప్రతి ఏడాది మాదిరి సహాయం చేయడానికి మేం ఏప్పుడు సిద్ధమే ననీ ఇప్పుడు కూడా సిద్ధంగా ఉన్నాం అని గోనెల ఒక ప్రకటనలో తెలిపి సంప్రదించండి 8008323757.

# ఆగని వర్షం...వీడని మబ్బులు

- వర్షాల వల్ల లోతట్టు గ్రామాలు జలమయం
- విద్యుత్ రాకపోకలకు అంతరాయం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ



**గిద్దలూరు జూలై 26 శుభ తెలంగాణ** :బంగాళాఖాతంలో అల్పపీడన వాయుగుండంలో ఏర్పడిన మార్పుల వలన ప్రస్తుతం రాష్ట్రం అంతటా ఎక్కడ చూసినా వర్షాలే.అయితే ఈ వర్షాల వల్ల కొందరు ఆనందపడుతుంటే అనేకులు చింతిస్తున్నారు.ఇందుకు గల కారణం ఈ వర్షాలపై నమ్మకం పెట్టుకుని వరి పంటకు నారు సిద్ధం చేసుకున్న రైతన్నలు ఇప్పుడు అదే వర్షానికి భాధకు లోనౌతున్నారు.ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గంలోని పలు లోత్తట్టు ప్రాంతాలలో వరి నారు పూర్తిగా నీట మునిగి ఏం చెయ్యాలో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.పంటలు పండించుకొనుటకు సిద్ధమై ఆనందాలతో తులతోగుతున్న వారిలో ఈ వర్ష ప్రభావం ఎలాంటి పరిస్థితులను రుచి చూపితుందో తెలియని పరిస్థితిలో ప్రజలు అయోమయంలో ఉన్నారు.అలానే పొట్టకూటికోసం రోజూ కూలీలకు వెళ్ళే కుటుంభాలకు ఈ వర్షాలు చెప్పుకోలేని బాధలను మిగిలుస్తున్నాయి.

**విద్యుత్ కోతతో పెను భాధలు**

వర్షా ప్రభావం వలన విద్యుత్ రాకపోకలకు అంతరాయం కలుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గాలి వానల వలన కరెంట్ తీగలు తెగపడి ఎందరో విద్యుత్ షాక్ ప్రభావానికి గురైన సందర్భాలు అనేకం.

**వాతావరణ శాఖ హెచ్చరికలు**

ప్రజలు వాతావరణ పరిస్థితులను అణుగునంగా నడుచుకోవాలని వాతావరణ శాఖ తెలిపింది.పొలాలకు వెళ్ళే వారు విద్యుత్ షాక్ కి గురి కాకుండా అన్నింటినీ గమనించి పనులకు వెళ్లాలని సూచించారు.అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం ఎక్కువ మొత్తంలో ఉందని తెలిపారు.బంగాళాఖాతంలో అల్పపీడన వాయుగుండం లో ఏర్పడిన మార్పుల వలన మరో నాలుగు రోజులు బారి వర్షాలు పడే అవకాశం ఉందని కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్..



**శుభ తెలంగాణ** :కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాన్ని గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్కు పిల్లలు ఎక్కువగా వచ్చే విధంగా చూడాలని రానివారికి ఇంటింటా తిరిగి వారి తల్లిదండ్రులకు చెప్పి పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపే విధంగా చూడాలని అన్నారు మరియు పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మరి గుడ్డు పెట్టాలని పిల్లలకు క్రమశిక్షణ విధానం అలవర్చుకునేలా చూడాలని గర్భిణీ స్త్రీలకు పాలు గుడ్డు ప్రతిరోజు అందించాలని మరియు రికార్డులు కరెక్ట్ గా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగమ్మ మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాన్ని లెక్కచేయకుండా డ్యూటీ చేసిన పోలీసులు.

ప్రజలకు దిశనిర్దేశాలు:సిఐ ఫనిధర్, ఎస్సై రాణా ప్రతాప్.



**శుభ తెలంగాణ గూడూరు మహబూబాబాద్)**గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజలు వారి అవసరాల నిమిత్తం వర్షంలో బయట తిరగకూడదని గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫనిధర్ ఎస్సై రాణా ప్రతాప్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజల సేవ మాకు ముఖ్యమంటూ, దొరవరి తిమ్మాపూర్ విలేజ్ కి ముందు ప్రవహించే వాగు దగ్గరకి వెళ్ళి వాగు లోని నీటి ప్రవాహం పరిశీలించడం జరిగింది. నీటి ప్రవాహం ఎక్కువ గా ఉన్నందున వాగు దాటకుండా ఉండాలని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగిందీ. చేపల వేటకు వెలకుడదు అనీ హెచ్చరించడం జరిగిందీ.
కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపడం జరిగిందీ.
అవసరమైతే తప్ప ప్రజలు బయటకి
రాకూడదు అని వివరించడమైనది. అదేవిధంగా పలు మండలాలకు సీఐ ఫైనల్ రాష్ట్రంలో పడుతున్న భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు బయటికి రావద్దని కరెంటు పట్ల అశ్రద్ధగా ఉండరాదని పలు జాగ్రత్తలు పాటించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఫనిధర్, ఎస్సై రానా ప్రతాప్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే బాలరాజు



**పోలవరం జులై 27 శుభ తెలంగాణ** :వాయుగుండం గా మారిన అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల పై నియోజకవర్గ పరిస్థితులు, తీసుకోవలసిన చర్యలపై ఈ రోజు దుద్దుకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రెవిన్యూ, పోలీస్, విపత్తుల శాఖ, వ్యవసాయ, హార్టికల్చర్, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు శాఖ అధికారులు, ఆర్ డి ఓ, ఐ టి డి ఏ పి ఓ లతో ఫోన్లో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సమీక్షించారు.

# అక్షర మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి - రాజిరెడ్డి



**శుభ తెలంగాణ నర్సాపూర్** : బాలిక అక్షర మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి. తండాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం సిగ్గుచేటని ప్రభుత్వంపై మండిపడ్డారు. వెల్దుర్తి మండలం పెద్దమ్మగడ్డ తండాలో కాలినడకన వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందజేశారు. కాగా.. తీవ్ర కడుపునొప్పికి గురైన బాలికను బైక్‌పై ఆసుపత్రికి తరలిస్తుండగా వాహనం బురదలో ముందుకు కదలలేదని, దీంతో ఆసుపత్రికి తీసుకెళ్లడం ఆలస్యమవడంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు వాపోయారు. అధ్వానంగా మారిన తండా రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, పీసీసీ ఫిషర్మెన్ కార్యదర్శి మల్లేష్, సీనియర్ నాయకుడు అన్వేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు యాదుల్, మాజీ సర్పంచి గోప్యా, కౌడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్ సింగ్, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, ధన్య, చందర్, ధర్మ పాల్గొన్నారు.

# పాత ఇర్వలాపురం పాల వాగులో టు వీలర్ వాహనం గల్లంతు,కాపాడమంటు ఆర్తనాదాలు

**శుభ తెలంగాణ : జులై 27 బయ్యారం:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని జగనాతండాకు చెందిన రాజశేఖర్ పాత ఇర్వలాపురం పంచాయతీ పరిధిలోని లో లెవెల్ పాల వాగుపై టు వీలర్ వాహనంపై ప్రయాణిస్తుండగా బయ్యారం పెద్ద గుట్టపై నుండి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో నీటి ప్రవాహంలో వాహనం కొట్టుక పోగా తన ప్రాణాలను రక్షించుకునేందుకు చెట్టు ఎక్కి కూర్చొని దిశ కు రక్షించమని ఫోన్ ద్వారా సమాచారం అందించారు.దీనిపై 100కు ఫోన్ చేయగా స్పదించలేదు.సంబదిత ఎస్ఐ ఉపేందర్ ఫోన్ చేయగా తన సిబ్బందిని సంఘటనా ప్రాంతానికి పంపినట్లు తెలిసింది.దీనితో కొత్త ఇర్వలాపురం స్తానిక యువకుడు రేఖా ఉప్పలయ్యకు ఫోన్ చేయగా పోలీసులు సహాయంతో జోరు వర్షం ను లెక్క చేయకుండా వరద నీటి నుండి స్తానిక ముగ్గురు యువకులు భూక్యా



రాజశేఖర్ ను ప్రాణాలతో కాపాడారు.దీనితో ప్రాణాలతో రక్షించిన పోలీసు సిబ్బంది కి ఎస్ఐ ఉపేందర్ కు, స్తానికులకు,దిశ ప్రతినిదికి బాధితుడు కృతజ్ఞతలు తెలియచేశాడు

# గ్రామాలలో బ్రిడ్జి లేక అవస్థలు పడుతున్న గ్రామస్థులు

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ప్రజాప్రతినిధులు



**శుభ తెలంగాణ** :కుమురం భీం జిల్లా// వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామంలో భారీ వర్షం కారణంగా ఒర్రె రావడంతో ఇళ్లలోకి మరియు పాఠశాలలోకి చేరిన నీరు. అదే అదేవిధంగా స్తంభించిన రాకపోకలు. పంట పొలాలలోకి వెళ్లిన రైతులు వారి యొక్క కచలం బండితో ఒర్రె దాటేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ గ్రామం నుంచి పోరుగు గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఈ ఒర్రె కి బ్రిడ్జి కట్టించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు మరియు మండల ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన స్పందన లేకపోయింది. వర్షాల కారణం వల్ల ఖిరిడి గ్రామానికి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఇక్కడ బ్రిడ్జి లేకపోవడంతో వర్షం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి కట్టించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేల్పూర్ ఎస్సై కే. వినయ్

**శుభ తెలంగాణ** : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని వేల్పూర్ మండల ప్రజలందరికీ వేల్పూర్ ఎస్సై కే. వినయ్ హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ మాట్లాడుతూ రాబోయే 48 గంటల లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి అని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వాగులు, చెరువులు, కుంటలు పొంగి పొర్లే ప్రమాదం ఉందిని ప్రజలు ఏదయినా ప్రయాణాలు (టూర్లు) ముందే అనుకొని ఉంటే అట్టి ప్రయాణాలు 48 గంటలు వాయిదా వేసుకోవాలని,అత్యవసరం అయితే తప్ప ఇంట్లో నుండి బయటకు వెళ్ళోద్దు అని తెలిపారు.రోడ్ల పై వరద నీరు ప్రవహిస్తున్నపుడు ప్రజలు ఏమవుతుంది లే అని నిర్లక్ష్యంగా వ్యవహరించి అలాంటి రోడ్లు దాటితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి రోడ్లు దాట రాదని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు వర్షం వల్ల ఏదయినా సమస్య వస్తే వెంటనే 100 నంబర్ కి కాని,




8712659862(ఎస్సై వేల్పూర్) నెంబర్ కి కాల్ చేయగలరని కోరారు.చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు.కరెంటు స్తంభాలు ముట్టుకోరాదని వేల్పూర్ ఎస్సై కే.వినయ్ తెలిపారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...




- తహశీల్దార్ భగవాన్ రెడ్డి

**శుభ తెలంగాణ** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో భారీ వర్షాల, గోదావరి వరదల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ భగవాన్ రెడ్డి కోరారు... ఈరోజు బూర్గంపహాడ్ మండలంలో సుమారు 10 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదయిందని, సమీపంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, గోదావరి వరద కూడా వేగంగా పెరుగుతూ రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి అతి సమీపంలో ఉన్నదని ఆయన తెలిపారు.
అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి ఎవరూ బయటకు రావద్దని వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, గోదావరి వరదను చూసేందుకు రావద్దని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు, వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలు అవసరమైతే పునరావస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. ఏదైనా అత్యవసరమైతే బూర్గంపహాడ్ ఫ్లాట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8142779232 ని సంప్రదించాలని సూచించారు.

# ప్రజాసేవకు భారతీయ జనతా పార్టీ అంకితం

- జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కుంజా వెంకట నర్సయ్య

**ఏలూరు జులై 27 శుభ తెలంగాణ** :మణిపూర్ లో జరిగిన సంఘట నను కేంద్రం చాలా సీరియస్ గా తీసుకొని రక్షణ వలయం గా అడుగులు వేస్తుందని బీజేపీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కుంజా వెంకట నరసయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ విషయం పై కొందరు పక్కదారి పట్టించి ఆర్,ఎస్,ఎస్,బిజేపి పై బురద చల్లే పనిలో ఉన్నారని,ఏదైనా సంఘటన జరిగితే అది బిజేపి,ఆర్,ఎస్,ఎస్,చేస్తున్న పనేనని చెప్పటం సిగ్గుచేటు అని పేర్కన్నారు.బీజేపీ ప్రభత్వం లేని మిగతా రాష్ట్రాల్లో ఏదైనా సంఘటన లు జరిగితే మరి ఆ ప్రభుత్వమే చెపిస్తుందా,ఆ పార్టీ కార్యకర్తలే చేస్తున్నారా అని మండి పడ్డారు.లేదా తప్పుడు ప్రకటనలు ఇచ్చేవారు చేపిస్తున్నరా అని ఘాటుగా విమర్శించారు.విమర్శ చేసే ముందు నిజాలు తెలుసుకొని చేయాలని లేని పక్షంలో తగిన గుణపాఠం చెప్పటానికి బీజేపీ పార్టీ వెనకడుగు వేయ దని గుర్తుంచుకోవాలని తెలిపారు.తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన గొప్ప పార్టీలుగా మిగలవని పేర్కొన్నారు.దేశానికి ఒకసారి ఎస్సీ ని రాష్టపతి,మరొకసారి ఎస్టీ ని రాష్టపతి చేసిన బిజేపి ని విమర్శించే అర్హత కాంగ్రెస్,కమ్యునిస్టు,మొఖిక వాదులకు లేదన్నారు.దేశంలో మళ్ళీ అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం అనేక చర్యలు తీసుకుంటుందని అవి త్వరలోనే అందరికీ తెలిసేలా ఉంటాయని పేర్కొన్నారు.పార్లమెంట్ లో,చర్చకు సిద్దంగా కేంద్రం ఉందని,అందుకు విపక్షాలు సహకరించకుండా ఆందోళన చేయటం విష సంస్కృతి కి బీజం పోసినట్లు ఉన్నారని తెలిపారు.

# పొంగిపొర్లుతున్న ముత్యాలంపాడు బ్రిడ్జి



**శుభ తెలంగాణ** :గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నుంచి పెగ్గళ్ళపాడు వెళ్లే రోడ్డు మార్గాన ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలోని లో లెవెల్ వంతెన వద్ద వాగు పొంగి ప్రవహిస్తుంది కావున ప్రజలు రాకపోకల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో ఈ రోడ్డు మార్గాన రాకూడదని సీఐ ఇంద్రసేనారెడ్డి ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి స్థానిక సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్ ఇరు గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్ రూరల్ సిఐ బి.గోవర్ధన్ రెడ్డి




**శుభ తెలంగాణ** : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ రూరల్ సిఐ బి.గోవర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న వాగులు , కాలువలు,చెరువుల వద్దకు వెళ్లే ప్రయత్నం చేయొద్దని అన్నారు. పాఠశాలలకు వరుస సెలవుల కారణంగా విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాబోవు రెండు మూడు రోజులలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ బి.గోవర్ధన్ రెడ్డి కోరారు.

# పశువుల కొట్టాలుగా దర్శనమిస్తున్న కంపోస్టు షెడ్లు





## కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**నర్సింహులపేట శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక ప్రణాళికలో భాగంగా పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని జీపీ సిబ్బందితో ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి వాటిద్వారా కంపోస్టు ఎరువుగా తయారు చేసి పంచాయతీకి ఆదాయం సమకూర్చాలని ప్రతి గ్రామ పంచాయతిలో సిగ్రిగేషన్ (కంపోస్టు) షెడ్లు %చీ=×జు+ూ% నిధుల నుంచి ఒక్కో కంపోస్టు షెడ్డుకు సుమారు రెండులక్షల యాభై వెయ్యిల రూపాయల వ్యయంతో నిర్మించారు

అయితే ఇంటింటా చెత్త సేకరణ చేస్తున్నప్పటికీ తడి పొడి చెత్తను వేరుచేసే ప్రక్రియ అమలు కావడం లేదు

సేకరించిన చెత్తను సేంద్రియ ఎరువులు తయారు చేసేలా నిర్మించిన వర్మి కంపోస్టు షెడ్ల వినియోగం లేక నర్సింహులపేట మండలం ఉమ్మడి జయపురం గ్రామ పంచాయతీలలో పశువుల కొట్టాలుగా మారాయి

కొన్ని గ్రామ పంచాయితీ లలో ఎరువు తయారి పై దృష్టి సారించగ పోగా, మరి కొన్ని గ్రామ పంచాయితీల్లో ఎరువు పోసి నెలలుగా చూపిస్తున్నారు తయారైన ఎరువును హరిత హరం మొక్కలతో పాటు రైతులకు విక్రయించాల్సి ఉంటుంది కాని పంచాయతీలు ఎరువు తయారి పై ఆసక్తి చూపడం లేదు ఉన్నతాధికారులు పర్యటించే అవకాశం ఉందని తెలుసుకుని తయారైన ఎరువును తీసుకువచ్చి షెడ్ల వద్ద ఉంచుతున్నారు

ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కంపోస్టు షెడ్ల ఏర్పాటు ఉద్దేశం నెర వేరేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రత్యామ్నాయ ఏర్పాటు..



**శుభ తెలంగాణ :**ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు వివరాలు కామరెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గత 20 రోజులుగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి పంచాయతీ కార్యదర్శి యాదగిరి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రైవేటు కార్మికుల చేత పారిశుద్ధ్య పనులను చేయిస్తున్నారు. పిట్లం గ్రామంలో చెత్త ట్రాక్టర్లు వీధిలో గుండా తిప్పుతూ చెత్తను సేకరిస్తూ ఎక్కడ కూడా చెత్త నిలువ లేకుండా చూసే విధంగా గ్రామ సర్పంచ్ పారిశుధ్య పనులు డ్రైనేజీలు అన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ప్రజలు వర్షాకాలం నేపథ్యంలో పరిశుద్ధ పనులు నిలిచిపోయినట్లయితే రోగాల బారిన పడే అవకాశం ఉంది కావున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పారిశుద్ధ్య పనులను చేస్తున్నట్లు వారు తెలిపారు.

# మణిపూర్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

- గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్



**శుభ తెలంగాణ :** మణిపూర్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని గిరిజన విద్యార్థి సంఘం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో గిరిజన రాష్ట్రపతి ఉండగా, ఇంత కిరాచకంగా. మణి పూర్ రాష్ట్రంలో, కుకి గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను,గిరిజనేతర వర్గాలకు చెందిన నేతలు బట్టలు తీసి ఊరేగింపుగా తీసుకొచ్చి మానభంగం చేయడం. యావత్ భారత మహిళా లోకానికి మచ్చ.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన, మన భారతదేశంలో అనగారిన వర్గాలైన గిరిజన తెగలకు చెందిన. మహిళలను పురుషులను ఈ దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక మూలన గిరిజన తెగలపై మానభంగాలు, హత్యలు, దాడులు అవమానాలు, జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో గత కొంతకాలం నుండి వలస గిరిజనే తరులకు మరియు కుకి గిరిన తెగల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలా రాష్ట్రం రావణ కాష్టంలా మారుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పటిష్ట చర్యలు తీసుకోకపోవడం మూలంగా గిరిజన మహిళలను వివస్త్రను చేసి ఊరేగింపుగా తీసుకొచ్చి నీచంగా మానభంగం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని దినేష్ నాయక్ డిమాండ్ చేశారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉధఅతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తో కలిసి బుధవారం మున్నేరు వాగు వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అలాగే పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఎవరికి ఏ సహాయం కావాలన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మహబూబాబాద్‌లోని పలు కాలనీల్లో నీళ్లు నిలిచిన చోట అధికారులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సాధ్యమైనంతవరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ శరద్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు...

# మృతుల కుటుంబాల పరామర్శ ఆర్థిక సహాయం.



**శుభ తెలంగాణ గూడూరు మహబూబాబాద్)** గూడూర్ మండలంలోని సీతానాగారం,భూపతిపేట గ్రామాలలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పర్యటించి ఇటివల చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తు అర్థిక సహాయం అందించి అదేవిదంగా బుధవారం చనిపోయిన బీద కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహాన్ని నివాళి అర్పించి అక్కడి నుండి ఆశ్రమ పాఠశాల కు వేళ్ళి వారి సమస్యలను తేల్సుకోని పై అదికారుల దృష్టికి తీసుకువేళ్ళి పరిష్కరిస్తామని హామి ఇస్తు భారి తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పలు పోర్లుతున్న వాగులను,కాలువలను సందర్శించి అదికారులు,అదికార పార్టి ప్రజాప్రతినిదులు పట్టించుకోకపోవడముతో వారిని తీవ్రంగా విమర్శిస్తు ఇప్పటికైన మేలుకోవాలని హేచ్చరించడము జరిగింది. ఈ పర్యటనలో గూడూరు మండల అధ్యక్షులు నూనావత్. రమేష్ నాయక్ ,సీనియర్ నాయకులు కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధా, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం. శ్రీపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ వాంకుడోత్ కొమ్మాలు, ఎలమందల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జింక నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**జింక నరేష్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం అబ్దుల్లాపూర్మెట్ మండలం అబ్దుల్లాపూర్మెట్టులో జై జవాన్ నగర్ కాలనీలోని గుడ్ షెఫర్డ్ ఉమ్మడి కుటుంబ అనాధాశ్రమంలో పేద విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ విద్యార్థులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి బాలరాజు గౌడ్, గడ్డం వెంకటేష్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ లో జరుగుతున్న దాడులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య .**



**శుభ తెలంగాణ :**...మణిపూర్ రాష్ట్రంలో కుకీ, నాగ మరియు మెహతి వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి వీటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘర్షణలు మణిపూర్ రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చాయి. మెహతి వర్గాలు సాగిస్తున్న దాడులు, దౌర్జన్యాలు, హింసలు, అత్యాచారాలకు ఎటువంటి శాస్త్రీయత చట్టబద్ధత లేదు. రాష్ట్రంలో మెహతి సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని హైకోర్టు తీర్పు దీనికి మరింత ఆజ్యం పోసింది. మెహతీలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఇప్పటికే కొండ ప్రాంతాలలో నివసిస్తున్న కుకీ, నాగ జాతుల ఆదివాసీలు తమ హక్కులను కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉన్న భూమి అటవీ సహజ సంపద అంతా కార్పొరేట్ల మయమవుతుందని తమ సంపదపై ఇప్పటికే కార్పొరేట్ సంస్థలు కన్ను వేసి వివిధ రకాల ఖనిజ సంపదలను దోసుక వెళ్లడానికి అనేక కుట్రలు కేంద్ర ప్రభుత్వం ద్వారా కోన సాగిస్తున్నారని, ఈ క్రమంలోనే మెహతి వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చితే తమ సహజ సంపద మొత్తం అభివృద్ధి చెందిన మెహతి వర్గాలే ఆక్రమించుకుంటాయని కూకీ నాగ జాతులు ఆందోళన చెందుతున్నాయి.వీటిపై హక్కు అధికారం తమదేనని కుకి ,నాగా ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఈ సమస్యను సామరస్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించ వల్సింది పోయి మెహతి వర్గానికి సపోర్టు చేస్తూ మరింత ద్వేషాలను రెచ్చగొడుతూ న్నాయి.మతపరమైన చీలిక తీసుకువచ్చి వారి మధ్య ఘర్షణలను తీవ్రం చేస్తున్నాయి. ఫలితంగా ఇప్పటికే సుమారు 500 మంది ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారని వివిధ సంస్థలు వెల్లడిస్తున్నాయి అంతేకాకుండా వందలాది గ్రామాలు ధ్వంసం చేశారని వేలాదిమంది తమ గ్రామాలను వదిలి వెళ్ళిపోయారని, తమ ప్రాణాలను కాపాడుకోవడానికి వెళ్ళిపోతున్న మహిళలు పోలీస్ క్యాంపులను చూసి వారి దగ్గరికి ఆశ్రయానికి వెళ్లితే మెహతి వర్గానికి చెందిన దుండగులు పోలీసుల రక్షణలో ఉన్న మహిళలను మెహతి వర్గం వారి ఆధీనంలోకి తీసుకొని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ అసభ్యకరంగా మహిళల పట్ల ప్రవర్తించి చివరకు మహిళలపై అత్యాచారాలు జరిపిన ప్రభుత్వము, పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం అంటే మెహతి వర్గానికి ప్రభుత్వం యొక్క సపోర్టు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. బేటి బచావో బేటి పడావో అనే నినాదాలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వంలో మహిళలను హత్యలు చేయడం, అత్యాచారాలు జరపడం రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వ హిందూ పాశిస్టు దుష్ట చర్యలో భాగమే మణిపూర్ పరిణామాలు. మణిపూర్ లో జరుగుతున్న దాష్టికానికి ముఖ్యమంత్రి బిరణ్ సింగ్, దేశ ప్రధాని మోడీ బాధ్యత వహించాలి. మణిపూర్ ప్రజలపై జరుగుతున్న మరణ హోమాన్ని ఆపాలని, బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ కోరుతున్నది.

# హామీలు మరిచిన పాలకులు..

- ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.
- రాంపురం హై లెవెల్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి.
- బ్రిడ్జి నిర్మాణంలో ప్రజాప్రతినిధుల అధికారుల నిర్లక్ష్యం తగదు
- బ్రిడ్జి సాధనకై ఉమ్మడిగా ఉద్యమించుదాం
- పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించుకుందాం.

**శుభ తెలంగాణ :** గత దశాబ్ద కాలం పైగా గార్ల మండలం రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావడానికి రాకపోకల సౌకర్యాలు లేక హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతుంటే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ విమర్శించారు. పిడిఎస్యు గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గార్ల బ్రిడ్జి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు హామీలు నీటి మూటలు కాకుండా హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని లేనియెడల పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని దీనికి రాజకీయాలకు అతీతంగా ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని లేనియెడల వచ్చే ఎన్నికల్లో ఏ ఒక్క ప్రజా ప్రతినిధులను గ్రామాలలో రాణియకుండా సూచనలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు వినయ్, ప్రవీణ్, అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గ్రామ పంచాయతీ కార్మికుల బిక్షాటన

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మా డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతి కార్మికులు చేస్తున్న సమ్మె 20 రోజులకు చేరినా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని, ఇళ్ళు గడవక ఇబ్బందులు పడుతున్నామని ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను పరిష్కరించాలని,బయ్యారం మండల గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం మండల కేంద్రం లో బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో తాము చేసిన పనికి కూడా జీతాలు రాలేదని ఇల్లు గడవడమే కష్టంగా ఉందని అందుకే బిక్షాటన చేస్తున్నామని ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను పరిష్కరించి మాకు కనీస వేతనం 19 000 ఇచ్చి మమ్ములను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎస్.కె లతీఫ్, స్వామి,లింగన్న, వెంకన్న, ఐలయ్య, సైదులు, చంద్రకళ, రాంబాబు,మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ గ్రామ నివాస ప్రాంతంలో స్థితిలవస్థలో కరెంట్ స్తంభం

## పలు సార్లు చెప్పిన పట్టించుకొని విద్యుత్ అధికారులు

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** ఇర్విన్ గ్రామం ఏపీజీవిబీ బ్యాంకు ఎదురుగ కాలనీ లో ఇండ్ల మధ్యలో వున్నా కరెంట్ పోల్ చాలా రోజుల కిందటిది కావడంతో మధ్యలో ఇరిగిపోవడం జరిగింది పలు సార్లు కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా లాభం లేకుంట పోయింది వర్ష కాలం కావడంతో స్తంబానికి కింద సీకులు తేలడంతో పిల్లలు తిరిగే ప్రదేశంలో ఎవరన్నా స్తంబానీ తాకితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు ఇప్పటికైనా విద్యుత్ పై అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నాను

# పెద్దవంగర మండల ప్రజలకు తహసీల్దార్ విజ్ఞప్తి

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హెల్త్ సబ్ సెంటర్ పరిశీలన



**శుభ తెలంగాణ :**భారీ వర్షాల నేపథ్యంలో పెద్దవంగర మండలంలోని గ్రామాలలో తహసీల్దార్ రమేష్ బాబు తన బృందంతో పర్యవేక్షించారు .ప్రజలు ఎవ్వరు వర్షాలు పడుతున్నప్పుడు చెరువులు వాగులు వంకలు వద్ద చేపల వేటకు వెళ్ళకూడదని అలాగే కరెంటు స్థంబాలను మూటుకోకూడదని సూచించారు. పాత గోడలు ఇండ్ల మధ్య ఉండకూడదని అవి ఈ వర్షాలకు కూలి ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు.తదుపరి హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు . ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి హెల్త్ సబ్ సెంటర్ ను ఉపయోగించుకోవాలి అని చెప్పారు.అలాగే చెరువు కట్టలు మత్తడులు బ్రిడ్జిలు వర్షాల కారణంగా ఎటువంటి పగుళ్ళు లేకుండా ధృడంగా గట్టిగా ఉన్నాయి అని రిపోర్ట్ తెలిపారు..

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com